# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

మంగళవారం
30.12.2025

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


అసెంబ్లీకి

## పెద్దసార్

ఉన్నది మాత్రం ఐదు నిమిషాలే

కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్

4లో



మరోసారి ఐపీఎస్‌ల బదిలీలు..
ఫ్యూచర్ సిటీ సీపీగా

## సుధీర్ బాబు



తెలంగాణలో మరోసారి ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. పోలీస్ కమిషనరేట్లను పునర్ వ్యవస్థీకరించడంతో నలుగురు సీనియర్ ఐపీఎస్‌లకు స్థానం చలనం తప్పలేదు.

4

# బయటపెడతాం

## హరీశ్‌వి దిగజారుడు మాటలు



ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని అనుకుంటున్నారు

హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకు?

అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోంది

ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతాం

మంత్రి ఉత్తమ్ ఫైర్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు.

4

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్

ఉత్తర్వులు జారీచేసిన పంచాయతీరాజ్ డైరెక్టర్




➤వివరాలు..04లో..

రసవత్తరంగా

# మహా రాజకీయం



- కలిస్తేనే నిలుస్తాం
- తత్వం బోధపడినట్లేనా?




- ఏకమవుతోన్న విచ్ఛిన్న కుటుంబాలు
- కల్సిపోయిన పవార్ కుటుంబం
- ఇటీవలే ఒక్కటయిన ఠాక్రే సోదరులు
- మున్సిపల్ ఎన్నికల్లో కలిసే పోటీ

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన 'పవార్' కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ , శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి-చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)-ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి.ఈ విషయాన్ని అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు.కాగా, ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు.

2

# ఆరావళిపై సుప్రీం కీలక ఆదేశాలు

## పాత ఉత్తర్వులపై స్టే





తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా

ఆరావళి పర్వతాల్లో గనుల తవ్వకాలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. స్థానిక భూమి ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకు మించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విష యం తెలిసిందే. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తం గా నిరసనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాస నం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

2

## రసవత్తరంగా

# మహా రాజకీయం



- కలిస్తేనే నిలుస్తాం
- తత్వం బోధపడినట్లేనా?



- ఏకమవుతోన్న విచ్ఛిన్న కుటుంబాలు
- కల్సిపోయిన పవార్ కుటుంబం
- ఇటీవలే ఒక్కటయిన ఠాక్రే సోదరులు
- మున్సిపల్ ఎన్నికల్లో కలిసే పోటీ

**మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన 'పవార్' కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ , శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి-చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)-ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి.ఈ విషయాన్ని అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు.కాగా, ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు.**

**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన 'పవార్' కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ , శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి-చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)-ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు. 'పవార్ పరివార్ (కుటుంబం) మళ్లీ కలిసింది' అని ప్రకటించారు. జనవరి 15న జరగబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టాలని సూచించారు.కాగా, ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు పవార్ ఫ్యామిలీ కూడా ఒక్కటి కావడంతో మహా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

## అసెంబ్లీలో కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఆసక్తికర సంఘటన జరిగింది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సోమవారం సభకు హాజరయ్యారు. అయితే చైర్‌లో కూర్చుకున్న కేసీఆర్‌ను.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చి కలిశారు. నమస్కారం చేస్తూ తన దగ్గరకు వస్తున్న సీఎం రేవంత్‌ను చూసి కేసీఆర్ లేచి నిలబడ్డారు. ఆ తర్వాత ఇద్దరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. ఉదయం 10.30 నిమిషాలకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. కేసీఆర్ ఆరోగ్యం, యోగక్షేమాల గురించి సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలు

## ఏటూకాకుండా పోయారు..

### అసెంబ్లీ సమావేశాల వేళ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు




అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు.

## ఆరావళిపై

# సుప్రీం కీలక ఆదేశాలు

### పాత ఉత్తర్వులపై స్టే





**తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా**

**ఆరావళి పర్వతాల్లో గనుల తవ్వకాలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. స్థానిక భూమి ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకు మించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తం గా నిరసనలకు దారి తీసింది.ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాస నం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.**

**ఢిల్లీ:** ఆరావళి పర్వతాల్లో గనుల తవ్వకాలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. స్థానిక భూమి ఉపరితలం నుం చి 100 మీటర్లు లేదా అంతకుమించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాసనం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ , జె.కె. మహేశ్వరి, ఎ.జి. మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ అంశాలను పరిశీలించడానికి కొత్త నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అంతేకాదు, ఈ అంశంపై సుమోటోగా దాఖలైన కేసుపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి, ఆరావళి రాష్ట్రాలైన రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, హర్యానాకు కోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా వేసింది. ఈ ఏడాది అక్టోబర్ 13న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ ఆరావళి పర్వతాలకు కొత్తగా 100 మీటర్ల నిర్వచనాన్ని సుప్రీంకోర్టు వద్ద ప్రతిపాదించిన విషయం తెలిసిందే. మంత్రిత్వశాఖ అందచేసిన 100 మీటర్ల నిబంధన సిఫార్సును సుప్రీంకోర్టు నవంబర్ 20న ఆమోదించింది. అయితే, సుప్రీం తీర్పుపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. ఆరావళిపై తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని కోరుతూ న్యాయవాది, పర్యావరణ కార్యకర్త జితేంద్ర గాంధీ భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి సోమవారం లేఖ రాశారు.ఎత్తు ప్రాతిపదికన పర్వతాన్ని నిర్ణయించడం వల్ల అనాలోచితంగా అది వాయువ్య భారతదేశం వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణను బలహీనపరుస్తుందని రాష్ట్రపతికి కూడా పంపిన తన లేఖలో జితేంద్ర పేర్కొన్నారు. సుప్రీం తీర్పుతో ఆరావళి పర్వత శ్రేణుల్లో 90 శాతం పర్వతాలు రక్షణను కోల్పోతాయని, మైనింగ్, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు విచ్చలవిడిగా సాగి పర్యావరణ విధ్వంసం జరుగుతుందని, థార్ ఎడారి ఢిల్లీ వరకు విస్తరించి భూగర్భ జలాల రీచార్జ్ నిలిచిపోవడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతింటుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# జనవరి 2వ తేదీకి శాసనమండలి వాయిదా

**హైదరాబాద్:డిసెంబర్ 29:**

తెలంగాణ శాసనమండలి వాయిదా పడింది. వచ్చే ఏడాది జనవరి 2వ తేదీ వరకు వాయిదా పడింది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం 10.30 గంటలకు తొలి రోజు మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అనంతరం సంతాప తీర్మానం ప్రకటించి, మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు మండలి నివాళులర్పించి సంతాపం తెలిపింది.సమావేశాల్లో భాగంగా పలు ఆర్డినెన్స్‌లు, డాక్యుమెంట్లను మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు మండలిలో ప్రవేశపెట్టారు. అనంతరం మండలి సమావేశాలను జనవరి 2వ తేదీకి వాయిదా వేశారు.





# ప్రజల పరేషాన్లు పాలకులకు పట్టవా?

## రోడ్డుపై నుండి మురుగునీరు వెళ్లడం ఇక్కడి రహదారుల ప్రత్యేకతా ?

## దుర్గంధంతో దోమల స్వైర విహారం

**వాస్తవం : రాజేంద్రనగర్**

మురుగు నీటి ప్రవాహంతో దుర్గంధ భరితమైన రహదారులతో పరేషాన్ అవుతున్నా అటు పాలకులకు, ఇటు అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ లక్ష్మీ గూడా గ్రామంలో న్యూ బ్రిలియంట్ స్కూల్ ముందు శ్రీ సాయి క్లినిక్ సమీపంలో మ్యాన్ హోల్ ఉప్పొంగి మురుగునీరు ప్రవహిస్తున్న దృశ్యాలు కనిపించాయి. స్కూల్ విద్యార్థులు ఈ దుర్గంధంలోనే రాకపోకలను కొనసాగించడం గమనించదగ్గ విషయం. పెద్ద పెద్ద గుంతలలో నిలుచున్న డ్రైనేజీ నీటితో స్థానికుల కష్టాలు వర్ణనాతీతం. అంతేకాకుండా మైలార్దేవ్పల్లి దుర్గా నగర్ చౌరస్తా రూప్ సాగర్ షాపింగ్మాల్ వెనకాల ఉన్న రహదారి మూల మలుపు మురుగు నీటితో నిండిపోయింది. గుంతలకు తోడు మురుగు నీటి ప్రవాహంతో నానా అవస్థలు పడుతున్న జనం. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు కూడా వెళ్లలేని పరిస్థితులు దాపురించాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిసరాలు దుర్గంధ భరితంగా తయారయ్యాయని కాలనీ వాసులు వాపోతున్నారు. రహదారులు మురికి కూపంలా మారాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ పైపులైన్ల ద్వారా వెళ్లాల్సిన మురుగునీరు రోడ్డుపై నుండి వెళ్లడం ఇక్కడి రహదారుల ప్రత్యేకత అని చెప్పకనే చెప్తున్నట్లుగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. తీవ్రమైన దుర్గంధంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని బస్తీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలమండలి సిబ్బంది ఎప్పటికప్పుడు సిల్ట్‌ను తొలగించినా మరుసటి రోజు నుండి షరా మామూలే అని బస్తీ వాసులుఅంటున్నారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజలు కోరుతున్నారు.






### పాత డ్రైనేజీ లైన్లతోనే సమస్యలు

పాత డ్రైనేజీ లైన్లు ఉండడంతో సమస్యలు పునరావృతం అవుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు జలమండలి సిబ్బంది సిల్టును తొలగించి మరమ్మతులు చేపడుతున్నారు. దుర్గానగర్‌లో ఉప్పొంగుతున్న డ్రైనేజీ నీటి సమస్య జిహెచ్ఎంసికి సంబంధించింది. లక్ష్మీగూడాలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం..

**జలమండలి**
**డిప్యూటీ జనరల్ మేనేజర్ రేణుక**

# నట్టల నివారణ మందుల పంపిణీ



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసిన యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్.ఈ సందర్భంగా పి,పి,ఆర్ ఇంజెక్షన్ కూడా జీవాల కు రైతులు,గొర్రెల కాపరులు వేయిస్తే దొబ్బ రోగం రాకుండా జీవాలు ఆరోగ్యంగా ఉంటాయని పేర్కొన్న మండల అధ్యక్షుడు దేవేందర్ యాదవ్.కార్యక్రమంలో రామన్నపల్లె యాదవ సంఘం అధ్యక్షుడు మేడుదుల సాయిరాం యాదవ్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ పశు వైద్య అధికారి డాక్టర్ కే మౌనిక,సిబ్బంది శ్రీనివాస్,రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


విలేకర్లు కావలెను
వాస్తవం
సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను





వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

# బయటపెడతాం

## హరీష్‌వి దిగజారుడు మాటలు





ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని అనుకుంటున్నారు

హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకు?

అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోంది

ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతాం

మంత్రి ఉత్తమ్ ఫైర్

**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు.**

**హైదరాబాద్, డిసెంబరు 29 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిపడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలం గాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తా? అని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.హరీశ్‌రావును చూసి గోబెల్స్ కూడా సిగ్గుతో తలదించుకుంటారని ఎద్దేవా చేశారు. పాలమూరు – రంగారెడ్డిలో 90 టీఎంసీలకు ప్రతిపాదించారని గుర్తుచేశారు. 45 టీఎంసీల మైనర్ ఇరిగేషన్, 45 టీఎంసీల గోదావరి డైవర్షన్ అని వాడారని చెప్పుకొచ్చారు. వాళ్లు ఇచ్చిన జీవోనే తాము ప్రస్తావిస్తూ లేఖ రాశామని స్పష్టం చేశారు. తొలుత మైనర్ ఇరిగేషన్‌ను క్లియర్ చేయమని అడిగామని అన్నారు. పేజ్ -1లో ఇన్షియల్‌గా చేయమని అడిగామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో 7 టీఎంసీలకు ఒప్పుకుని వచ్చారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు. తాము మాత్రం పూర్తిచేసి పాలమూరు ప్రాంతానికి నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

---

సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు

## జాయింట్ చెక్ పవర్

ఉత్తర్వులు జారీచేసిన పంచాయతీరాజ్ డైరెక్టర్

**హైదరాబాద్:** గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ రూరల్ ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ డాక్టర్ జి శ్రీజన ఉత్తర్వులను జారీ చేశారు. 2019 జూన్ 17న అప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది. ఆ బాధ్యతలను కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జనవరి 31, 2023న గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేకాధికారికి చెక్ పవర్ ఇచ్చింది. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిధులు రెండేళ్లుగా నిలిచి పోయాయి. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా పడకేయగా, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకాధి కారులు నిధులు లేక ఇబ్బందులు పడ్డారు. ప్రజా సమస్యలను పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీలకు ఈనెల 17న ఎన్నికలు నిర్వహించారు. దాదాపు రెండేళ్ల తర్వాత సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈనెల 22న గ్రామ పాలన చేపట్టా రు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేకాధికారి జాయింట్ చెక్ పవర్‌ను రద్దు చేస్తూ తిరిగి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇచ్చింది.

---

అసెంబ్లీకి

# పెద్దసార్

### ఉన్నది మాత్రం ఐదు నిమిషాలే

### కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనమయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు కేసీఆర్. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.

---

మరోసారి ఐపీఎస్‌ల బదిలీలు..

ఫ్యూచర్ సిటీ సీపీగా

# సుధీర్ బాబు



**హైదరాబాద్:** తెలంగాణలో మరోసారి ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించడంతో నలుగురు సీనియర్ ఐపీఎస్‌లకు స్థానం చలనం తప్పలేదు. వీరి బదిలీకి సంబంధించిన జీవోను సోమవారం సీఎస్ రామకృష్ణ రావు విడుదల చేశారు. ఇప్పటివరకూ రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న జి.సుధీర్ బాబు 'ఫ్యూచర్ సిటీ'కి సీపీగా నియమితులయ్యారు. ఈయన 2001వ బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం సైబరాబాద్ ఎస్పీగా కొనసాగుతున్న అవినాష్ మహంతి మల్కాజిగిరి సీపీగా బదిలీ అయ్యారు. ఈయన 2005 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. 2019 బ్యాచ్ ఐపీఎల్ అయిన ఆక్షాంన్ష్ యాదవ్.. యాదాద్రి ఎస్పీగా వెళ్లనున్నారు. ప్రస్తుతం యాదాద్రి జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా సేవలందిస్తున్న ఆయన ఇక ఎస్పీ హోదాలో బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ప్రొవిజనింగ్, లాజిస్టిక్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న ఎం.రమేశ్ సైబరాబాద్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఈయన 2005 బ్యాచ్ ఐపీఎస్.

# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు**

**ఓసిల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పిలుపు**




**జగిత్యాల : వాస్తవం**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జనవరి 11నవరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభ ఏర్పాట్లపై సోమవారం జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశం లో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చీటి శిరీష రావు, ఐకాస నాయకులు అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల శ్రీనివాస్, పుల్లూరి సత్యనారాయణ, సిరిసిల్ల రాజేందర్ శర్మ, చీటి శ్రీనివాస్ రావులు మాట్లాడారు.జాతీయ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ... ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్లూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం జనవరి 11 న సాయంత్రం 3 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి "ఓసి ల సింహగర్జన" భారీ బహిరంగ సభకు ఓసి లంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సింహగర్జన బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఐకాస నాయకులు ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు మోతే ఉమాపతి శర్మ, వెంకటేశ్వర్ రావు, దేవరశెట్టి జనార్దన్, బద్దం నారాయణ రెడ్డి, మందల గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,నాగిశెట్టి అపర్ణ, అయిల్నేని స్వప్న, పురుషోత్తం రావు, సందీప్ రావు, సిరిసిల్ల వేణు గోపాల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఓటమి ఎరగని నేత



**- ఆరు సార్లు వార్డు సభ్యుడిగా గెలుపు**

**- అభినందించిన సర్పంచ్ వార్డు సభ్యులు**

**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కిష్టాపురం ఆంజనేయులు వరుసగా ఆరుసార్లు వార్డు సభ్యుడిగా గెలిచి ఓటమి నేతగా పేరు ప్రతిష్టలు సాధించారు. ఆరు పర్యాయాలు గ్రామంలో వార్డ్ సభ్యుడిగా పోటీ చేస్తూ గెలుపొందారు. మొన్న జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో నాలుగో వార్డ్ అభ్యర్థిగా పోటీచేసి రెండు సార్లు హ్యాట్రిక్ సాధించారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం అనంతరం రెండుసార్లు హ్యాట్రిక్ సాధించిన వార్డు సభ్యులు ఆంజనేయులను సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ ఆరుసార్లు వార్డు సభ్యులుగా గెలవడం అభినందనీయమన్నారు. ప్రజల మన్ననలు పొందిన వార్డు సభ్యులు ఆంజనేయులను మిగతా వార్డు సభ్యులు ఆదర్శంగా తీసుకొని తీసుకోవాలని సూచించారు. నిత్యం గ్రామములో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్ర్మంలో వార్డు సభ్యులు శ్రీరామ్ రెడ్డి అశోక్, బునారి రాజు, వెంకటేశం, పద్మ, నీరజ, అశ్విని, లక్ష్మి, రాధ పాల్గొన్నారు.

## గొర్రె మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**వాస్తవం : జగదేవపూర్**

గొర్రె మేకల పెంపకదారులు తప్పకుండా గొర్రె మేకలకు నట్టల నివారణ మందును వేయించాలని స్థానిక సర్పంచ్ రజిత పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో పశు వైద్యాధికారి శ్వేత ఆధ్వర్యంలో గొర్రె మేకలకు నట్టల నివారణ మందు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో గొర్రె మేకలకు నట్టల నివారణ మందులు వేస్తున్నామని వివరించారు. గ్రామంలో గొర్రె మేకల పెంపకదారులు తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని సూచించారు. ఈనెల 31 వరకు నట్టల నివారణ మందులు పంపిణి చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని గొర్రె మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గొర్రె మేకల పెంపకదారుల సంఘం అధ్యక్షుడు బండారి కిష్టయ్య, వైద్య సిబ్బంది మౌనిక,గోపాలమిత్ర యాదగిరి పాల్గొన్నారు.

# ప్రజా రక్షణే లక్ష్యం

**గోదావరిఖని పరిధిలో పోలీస్ నాకాబంధీ..**

**పెద్దపల్లి డీసీపీ బీ రామ్ రెడ్డి**

**అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్**

**నూతన సంవత్సర వేడుకలకు డీజేలకు అనుమతి లేదు**



**వాస్తవం:గోదావరిఖని :**

శాంతిభద్రతలలో భాగంగా గోదావరిఖని పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ నాకాబంధీ ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి డీసీపీ బీ రామ్ రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీసీపీ బీ రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని 5–ఇంక్లైన్, విఠల్ నగర్, తిలక్ నగర్ డౌన్, తిలక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్ నగర్, సంతోష్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలలో సీఐ–2, ఎస్సై 12, సిబ్బంది 100 మందితో ఒకేసారి నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంధీ నిర్వహించి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో పెద్దపెల్లి డీసీపీ బీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదా ర్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించారు.నాకాబంధీ సమయంలో అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించామన్నారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించినట్లు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి, 80 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు, 3 కార్లకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి ఈ నాకాబంధి చేపట్టినట్లు డీసీపీ తెలిపారు.ఈ ప్రక్రియ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రోజూ చేడుతామని డీసీపీ పేర్కొన్నారు.10 గంటల తరువాత స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామని, నూతన సంవత్సర వేడుకలు ఎవరి కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోవాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే లాగా ప్రవర్తించడం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత తాత్కాలిక ఆనందాల కోసం తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు.

# విశ్రాంత సింగరేణీయుల ఆత్మీయ సమ్మేళనం

**భారీగా హాజరైన విశ్రాంత కార్మికులు**

**వాస్తవం:రామగిరి**

ఆల్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత సింగరేణి కార్మికుల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయి రామ్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్రాంత కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ ఆపరేషన్ దత్తాత్రేయులు,సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచారీ, అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ హాజరై మాట్లాడారు.విశ్రాంత కార్మికులు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని,వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని వారు పేర్కొన్నారు.విశ్రాంతి అనంతరం కూడా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై సంఘం ద్వారా పోరాటం కొనసాగాలని సూచించారు.కార్యక్రమంలో సంఘ నాయకులు గౌతం శంకరయ్య, సురభి ప్రసాద్ మాట్లాడుతూ పెన్షన్, సీఎంపీఎఫ్,ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలపై ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ ఆత్మీయ సమావేశం ద్వారా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 జీ ఎం సుధాకర్ రావు,ఏ ఎల్పీ జీ ఎం నాగేశ్వర్ రావు,అధికారులు బాబ్ రావు,రిటైర్డ్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ,సంఘ ప్రతినిధులు పూదరి నర్సయ్య,పట్నం సత్యనారాయణ,ఎగోలపు మల్లయ్య,చిలుకల జవహర్,తోట మొండయ్య, ఎం డీ సలీం,కోలిపాక సత్యనారాయణ, నలువల దామోదర్,కే శ్రీనివాస్ రెడ్డి,పాముల శేషగిరి,కొండ సమ్మయ్య,ఆయిలయ్య,వసంత నాగేశ్వర్ రావు,ఒజిర్,రఫీ,రంగిశెట్టి వెంకన్న, రామిడి వెంకటేశ్వరు, నూనె రాజేశం,చిట్యాల యాకూబ్,గందం సత్యనారాయణ,పార్నా బక్కయ్య,విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



# యువత వ్యాపారం వైపు అడుగులు వెయ్యాలి

**కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**బోడుప్పల్‌లో కుబేర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం**

**ముఖ్య అతిథులుగా మంత్రి గడ్డం వివేక్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్**

**మేడిపల్లి : వాస్తవం :**

జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన కుబేర ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ,బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇలాంటి వ్యాపార సంస్థల ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధంగా ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణ ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,ఫీర్జాదిగూడకార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డీప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,నిర్వహకులు మాజీ



కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు బోమ్మక్ రమేష్,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బోమ్మక్ విశ్వనాథ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోమ్మక్ అజయ్, మాజీ కార్పొరేటర్‌లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు బోమ్మక్ నిఖిల్ ,తదితరులు పాల్గొన్నారు.



# మద్నూర్‌లో అధ్వాన్నంగా పారిశుధ్యం

**పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి**

**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది.ఇందుకు కారణం పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం, పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వల్లే, అని పలువురు ఆరోపిస్తున్నారు. వార్డులలో రోడ్లకు ఇరువైపుల చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. రోజుల తర బడి చెత్త కుప్పలు కుళ్ళిపోవడంతో పాదచారులు దుర్వా సనలతో ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్న వారికి కనీసం అవగాహన కల్పించకుండా విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చేతులు దులుపుకుంటున్నారు. సకాలం లో పంచాయతీ చెత్త బండి రాకపో వడమే అని పలువురు తెలుపుతున్నారు. అంతే కాకుండా సకాలంలో మురికి కాలు



వలలో పేరుకుపోయిన చెత్తను తొలగించక పోవడంతో మురికి కాలువలలో నీరునిలువ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. తద్వార ఇండ్లలో దోమలు చేరి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పంచాయితీ పరిధిలో పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంబంధించిన అధికారులపై, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**ది క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్**

# అధ్యక్షుడికి ఘన సన్మానం



**వాస్తవం:భద్రాద్రి కొత్త గూడెం**

వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శ్రీ కృష్ణావతార వేడుకను భద్రాచల సీతారామచంద్రస్వామి దేవస్థానం వారితో కలిసి అత్యంత వైభవంగా, భక్తుల మనసును హత్తుకునే విధంగా, సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ వేడుకను తలపించేలా కృష్ణావతార వేడుకను అంగరంగ వైభవంగా నడిపించిన ది క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు దొడ్డిపట్ల కోటేష్ని (ఆర్ కె షాపింగ్ మాల్) భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ,గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్,వార్డు మెంబర్లు కలిసి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ భద్రాచలం గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ది క్లాత్ అండ్ రెడీమేడ్ షోరూం అసోసియేషన్ వారు కూడా భాగస్వాములు కావాలని,వారి సహాయ సహకారాలు భద్రాచలం గ్రామపంచాయతీకి అవసరమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బొంత రమణ,నిట్టా రాజు, చెంచు సుబ్బారావు, తాటి ఉదయ్, కావూరు గోపి,కారం సుజాత, సున్నం భూలక్ష్మి,భూక్య సుశీల,ఇలమల అశోక్ కుమార్,జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

### దూళ్ళగుట్ట లక్ష్మీనరసింహస్వామి గుట్టను

# రాష్ట్ర స్థాయి పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తాం

సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు
భాషబోయిన భాస్కర్రావు

వాస్తవం : కోదాడ

కోదాడ మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో వెల సిన ప్రసిద్ధ దూళ్ళగుట్ట లక్ష్మీనరసింహస్వామి గుట్టను స మగ్రంగా అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయి పుణ్యక్షేత్రంగా తీ ర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని గ్రామ స ర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాషబోయిన భాస్కర్రావు అన్నారు. సోమవారం యర్రవరం గ్రామంలోని శ్రీ బాల ఉగ్ర ల క్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. దూళ్ళగుట్ట లక్ష్మీనరసింహస్వా మి గుట్టకు నిత్యం కోదాడ నియోజకవర్గంతో పాటు పరిసర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి వస్తున్నారని తెలిపారు. అయితే భక్తుల సం ఖ్యకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు ఇం కా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని పేర్కొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో రహదారి సదుపాయం మె రుగుపరచడం, విద్యుత్ సరఫరాను పటిష్టం చేయడం, శుద్ధ తాగునీటి సౌకర్యం కల్పించడం,పారిశుధ్య నిర్వహ ణ,భక్తుల కోసం విశ్రాంతి మందిరాలు,షెడ్లు, మరుగు దొడ్ల వంటి వసతులు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గుట్టపైకి వెళ్లే దారిని మ



రింత సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. దేవాలయ అభివృద్ధి జరిగితే యర్ర వరం గ్రామానికి ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపు లభిం చడంతో పాటు గ్రామంలో వ్యాపారాలు, ఉపాధి అవకా శాలు పెరుగుతాయని అన్నారు. దేవాలయంలో పనిచేసే కార్మికుల జీతభత్యాల సమస్య కూడా పరిష్కరిస్తామన్నా రు. భక్తుల రాకతో స్థానిక యువతకు ఉపాధి కల్పనకు అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశా రు.ముందుగా పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ శాలిని మస్తా న్, ఆలయ గౌరవ సభ్యులు బ్రహ్మయ్య, వార్డు సభ్యులు ఎం శ్రీను, పి శ్రీహరి, భవాని, నరసింహారావు, నెట్టెం నాగేంద్ర, గ్రామ నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాజా మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌ల పెం డింగ్ బిల్లుల కోసం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సోమ వారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా చందుర్తి మండలంలోని తాజా మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో బంధించారు.న్యాయబద్ధంగా అభివృద్ధి పను లకు చేపట్టిన పనుల బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం దక్షి ణం అందించాలని తాజా మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేశారు.అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యమనిఅన్నా రు.సిరికొండ ప్రేమలత– శ్రీనివాస్,చిలుక అంజిబాబు, దుమ్మ అంజయ్య అరెస్ట్ కు గురైయ్యారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## విద్యార్థులకు ప్రతిభ పోటీలు



వాస్తవం : చందుర్తి

మై భారత్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం భారతర త్న అటల్ బీహారి వాజ్ పేయ్ జయంతిని పురస్కరిం చుకొని సుపరిపాలన దినోత్సవం లో భాగంగా విద్యా ర్థులకు వ్యాసరచన,ఉపన్యాసం పోటీలు నిర్వహించా రు.ఈ సందర్భంగా అటల్ బీహారి వాజ్ పేయ్ దేశాని కి చేసిన సేవలు గురించి విద్యార్థులు తమ ఉపన్యా సం ద్వారా వ్యాసరచనలో వివరించారు.ఈ కార్యక్ర మం అతిథులు వాజ్ పేయ్ విజయాల గురించి వివ రించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశా రు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం, మై భారత్ ప్రతినిధి గంగిపల్లి స్వామి, పూర్వ విద్యార్థి నాయకులు పొంచెట్టి రాకేష్, మార్త రాజు, గుగ్గిళ్ళ సాగర్, మేడిశెట్టి శ్రీహరి, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన వ్య క్తి మృతి స్థిమితం లేక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పా ల్పడ్డాడు. అందించిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నా యి...లింగంపేట గ్రామానికి చెందినఇందూరి సత్తవ్వ వ్యవసాయం చేసుకుంటు బతుకుతున్నారు. నా కోడుకు ఇందూరి రాములుగతంలో నా కుమారునికి రెండు పెళ్లిల్లు అయి విడాకులు అయినాయి. 2017 వ సంవ త్సరంనుండి నా కొడుకు మతిస్థిమితం సరిగ్గా ఉండటం లేదు. అప్పటి నుండి జనాలో చూపిస్తుమందులు వాడు తున్నారు.పని మందులు వాడిన మానసిక పరిస్థితి మె రుగు పడటం లేదు.ప్రస్తుతం మా ఇంట్లో నేను నా కొ దుకు ఇద్దరమే ఉంటాము. నా కొడుకు నాకు చెప్పకు ఁదాతరచుగా ఇంట్లో నుండి బయటకు వెళ్ళి తిరిగి వస్తూంటాడు. అప్పుడప్పుడు నాకు చావబాద్దిఅవుతుంద ని నేను చనిపోతానని అంటుండేవాడు. ఈ క్రమంలో ఈ రోజు తేది సోమవారం ఉదయం 7.30 గంటలకు నేను ఏండ పొద్దుకు ఇంటి బయట కూర్చున్నాను. అ ప్పుడునా కోడుకు ఇంట్లో నాకు చాతకాదని అతడే వం ట చేస్తున్నాడు. నేను మళ్ళీ తిరిగి అందాదా ఉదయం



8.00 గంటలకు ఇంట్లోకి వెళ్ళి చూడగా ఇంటి పై కస్తు కు గల పూడికి పగ్గంలో ఊరి వేసుకొని వేలాడుతు కన బడినాడు. దగ్గరికి వెళ్ళి చూడగా చనిపోయి ఉన్నాడు. నేను అరువుగాఇందూరి రాజు వచ్చి చూసినాడు. నా కోడుకు మతి స్థిమిత్తం లేక మనస్థాపం చెంది జీవితం పైవిరక్తి చెంది తనకు తాను ఉరి వేసుకొని చనిపోయి నాడు. ఈ మరణంపై నాకు గాని, నాకుటుంబ సభ్యుల కు గాని ఎవరిపై ఏలాంటి అనుమానం లేదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు.అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారం భించారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన పోలీస్ కమిషనర్

వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలంలోని ఆల్ ఫ్రెడ్ నోబెల్ పాఠశా లలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం హాజరై క్రీడాకారులతో కొద్దిసేపు వాలీబాల్ మ్యాచ్ ఆడి యువతను ఉత్సాహపరిచారు. అనంతరం కేశవపట్నం– మొలంగూర్ జట్ల మధ్య జరిగిన వాలీబాల్ ఫైనల్ మ్యా చ్‌ని తిలకించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ డ్రగ్స్ ను సమాజంలోని అన్ని వర్గాల వారు సమష్టిగా కృషితో నిర్మూలించవచ్చు అన్నారు. యువతకు మాదక



ద్రవ్యాల వినియోగంతో వలన చెడుకు అలవాటు పడి నష్టం జరుగుతుందని తెలిపారు.క్రీడల వలన యువతకు మానసిక ఉల్లాసం కలుగుతుందని క్రీడలు యువతకు ఎంతో ముఖ్యమని అన్నారు. ఆన్లైన్ గేమ్ వలన యువత నష్టం జరుగుతుందని వాటిని మానుకోవాలని సూచిం చారు.డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుం చి వేయాలన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభి న్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నా శనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగు తున్నదన్నారు. కొంతమంది విద్యార్థులు తెలిసి, తెలియ ని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసు కుంటున్నారని తెలిపారు. అనంతరం విజేతలకు మొదటి బహుమతిగా కేశవపట్నం గ్రామ క్రీడాకారులకు,రెండో బహుమతి మొలంగూరు గ్రామ క్రీడాకారులకు మెమెం టోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఐపీఎస్ అధికారి సోహమ్, ఏసీపీ మాధవి, హుజరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి, ఏఎస్ఐ సంపత్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆశావర్కర్ల ముందస్తు అరెస్టులు

# తీవ్రంగా ఖండించిన జిల్లా సిఐటియు

వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్, రూరల్ల ఆశా వర్కర్లను సోమ వారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి ఆశా వర్కర్ను గంటల తరబడి పోలీస్ స్టేషన్ లో ఉంచడాని జిల్లా సిఐటియు తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆశా వర్కర్ ల డిమాండ్ లను నెరవేర్చాలని తప్ప ఈ రకంగా ఆశా వర్కర్ లను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కూర్చోబెట్టి అవమానించడం ఎంతవరకు సమంజసం కాదని, ప్రభుత్వం తక్షణమే ఆశా వర్కర్ లకు ఫిక్స్ డ్ వేతనం, కనీస భద్రత, కనీస భీమా సౌ కర్యం,మట్టి ఖర్చులు,తదితర డిమాండ్లను పరిష్కరిం చాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో




ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా ప్రభుత్వం పోలీస్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేయాలని తక్షణమే వారి డిమాండ్ లనుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యులు గురిజాల శ్రీధర్,ఆశావర్కర్లు బాస లత,పాక ఉమా,గు మ్మడి జయ శీల,దమ్మలత,రేణుక,లావణ్య,పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి**

వాస్తవం : మాడుగులపల్లి

షాపుల్లోని యూరియా యాప్ లో ఎక్కడ దొరుకుతుం దని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి విమర్శించారు.మాడుగులపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడి ప్రభుత్వంపై ఎక్కడ చెడ్డ పేరు వస్తుందోనని రేవంత్ ప్రభుత్వం ముం దుగానే యాప్ అని మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు. నిజంగా రైతులపై ప్రేమ ఉంటే డిసెం బర్ లోనే రైతుబంధు వేయాలని, అదేవిధంగా యూరి యా కొరత లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇచ్చి తీరాల్సిందేనని అన్నా రు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశిం



చినన్ని సీట్లు రాకపోవడంతో ఎంపిటీసీ జడ్పిటిసి ఎన్నిక లను ఆలస్యం చేసే విధంగా అదేవిధంగా, సహకార చైర్మన్ లను నామినేటెడ్ గా ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా చేసే ది ప్రజాపాలన అయితే ఎంపిటీసీ జడ్పిటిసి,స్థానిక సహ కార సంఘం ఎన్నికల నిర్వహించి రుజువు చేసుకోవాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇసుక బాయ్ గూడెం ఉప సర్పంచ్ వల్లపు దాసు సంధ్య శేఖర్ , ప్రశాంత్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా

# బాధ్యతలు స్వీకరించిన ఏ. శైలజ

**సన్మానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**


మేడిపల్లి : వాస్తవం

జి హెచ్ యం సి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ఏ. శైలజని,సర్కిల్ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మ ర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ, మేడిపల్లి పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సమయం కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ సానుకూలంగా స్పందిస్తూ, మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మేడిపల్లి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉం టానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన




కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మాధుసూ దన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షు లు ప్రభు,మల్లం వెంకటేష్ గౌడ్,యాసారం శ్రీనివాస్, పాశం నరేందర్ రెడ్డి,బుల్లెట్ శంకర్,కోనేటి వెంకట్,అ మర్ పటేల్,కిరణ్ నాయక్, కళ్యాణి పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



### బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజకి

## శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి : వాస్తవం**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ గా శైలజ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేట ర్లు కొత్త చందర్ గౌడ్,భూక్యా సుమన్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,చీరాల నరసింహ,తదితరులు పాల్గొని డిప్యూటీ కమిషనర్ శైలజ శుభాకాంక్షలు తెలిపారు.

### జి.యంను,సర్పంచులను సన్మానించిన

# వర్తక సంఘం నాయకులు



**వాస్తవం : రామగిరి**

ఆర్జీ-3 జి.యం గా పదవి విరమణ పొందుతున్న జి. యం నరేంద్ర సుధాకర్ రావును సోమవారం సెంటిన రీ కాలనీ రామగిరి వర్తక సంఘశీ ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు.ఇటీవల నూతనంగా సర్పంచులుగా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావు (రత్నాపూర్),చిందం మహేష్ (పన్నూరు) లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామగిరి వర్తక సంఘం అధ్యక్షులు ఆ కుల నారాయణ,ఉపాధ్యక్షులు గట్ల సంపత్ రెడ్డి (సం ఘమిత్ర),కొంక రాజు (బేకరీ),చికెన్ సెంటర్ రాజు, పూసర్ల మొగిలి,విజయ డ్రెస్సెస్ సంపత్,కంగన్ హాలు గోపాల్,డ్రెస్సెస్ రాములు,నీటెక్స్ పబ్బా సది,రిలయన్స్ వెంకన్న,సమ్మేట రాజేశం,వాచ్ రిపేరు శ్రీధర్,దేవ ర మేష్,ఫ్రిడ్జ్ రిపేర్ రమేష్,కొలిపాక కుమార్,లక్ష్మీనారా యణ,ఆషాడపు రమేష్,ఫాస్ట్ ఫుడ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి సంస్థ సహకారంతో

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం

**అక్కేపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యల సంధ్యారాణి సురేష్**



వాస్తవం:మంథని,

సోమవారం మంథని మండలం అక్కేపల్లి గ్రామంలో సర్పంచ్ పెయ్యల సంధ్యారాణి సురేష్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, సింగరేణి సంస్థ ఆర్జి త్రీ జి ఎం సుధాకర్ రావు వారి సహకా రంతో అక్కేపల్లి గ్రామ మహిళలకు ఉచిత కుట్టు మిష న్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు సర్పంచ్ పెయ్యల సంధ్యారాణి సురే ష్కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా సర్పం చ్ పెయ్యల సంధ్యారాణి సురేష్ మాట్లాడుతూ మహిళ సాధికారతే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఇది ప్రారంభం మాత్రమేనని రానున్న రోజుల్లో మరిన్ని మంచి పనులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసు కుపోయేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కెపల్లి గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో మల్లికార్జున స్వామి వార్షికోత్సవాలు

**హాజరుకానున్న పుర ప్రముఖులు**

**వాస్తవం : అందోల్**



ఫిబ్రవరి మొదటి వారంలో జోగిపేట పట్టణంలోని మల్లన్న కాలనీలో కొలువుదీరిన శ్రీ కేతకి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు జరుగుతాయని, ఈ ఉత్సవాల్లో కురుమ కులాస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ పట్టణ గౌరవ కురుమ సంఘం, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గూడెం మల్లయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పట్టణంలోని డాకూర్ రోడ్డు మార్గంలో ఉన్న బీరప్ప ఆలయం వద్ద కురుమ కులాస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలో నిర్వహించే మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం సంబంధించి కులస్తులతో పలు విషయాలు చర్చించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిద్దామని, దీనికి కులస్తులందరూ సహకరించాలని కోరారు. మల్లికార్జున ఆలయం వద్ద స్వామి వారి కళ్యాణం, బోనాల ఊరేగింపు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. ప్రథమ వార్షికోత్సవానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎంపీలు సురేష్ షెట్కర్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఎగ్గే మల్లేశం, నగేష్ యాదవ్ ఇతర రాజకీయ నాయకులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు గొర్లకాడి మల్లేశం, ప్రధాన కార్యదర్శి మాసగొని మల్లేశం, సభ్యులు గొర్లకాడి వెంకటేశం, ఊస జోగినాథ్, నాగరాజ్, మాణిక్యం, ఎం. లక్ష్మణ్, శ్రీశైలం, కృష్ణ, కడాల రాములు, సదాశివుడు, బి. మల్లేశం, మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో బాల వికాస నీటి శుద్ధీకరణ పథకం

**గ్రామ నాయకుల శిక్షణ కార్యక్రమం**

**వాస్తవం : రామగిరి**



హన్మకొండలో సోమవారం నిర్వహించిన బాల వికాస నీటి శుద్ధీకరణ పథకం గ్రామ నాయకుల శిక్షణ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య,ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్,వార్డు సభ్యులు కాల్వ రజితశ్రీనివాస్, వార్డు సభ్యులు కన్నూరి శశికుమార్ హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామస్థాయిలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా ప్రాముఖ్యత,నీటి శుద్ధీకరణ విధానాలు,ప్లాంట్ నిర్వహణ,ప్రజల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాల వికాస నీటి శుద్ధీకరణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామ నాయకుల పాత్ర కీలకమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన,స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

**రైతుల వ్యవసాయ పంటల పరిస్థితులను**

# అడిగి తెలుసుకున్న మనాలి ఠాకూర్

**రామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాగూర్ సతీమణి**

**వాస్తవం : అంతర్గాం**





పెద్దపల్లి జిల్లారామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రైతులను కలిసిముచ్చటించిన–రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో రామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాగూర్ సతి మణి మనాలి ఠాగూర్ పర్యటించి పొలాల్లో నాట్లు వేసిన రైతులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సాగు పరిస్థితులు, పంటల వివరాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. అలాగే నాడు నేడు ఒక అధికారం లేకున్నా ఉన్న ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకే నేను అంకితం అంటూ మన రాజన్న మీ వెంటే ఉంటూ మీకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యేగాఈరోజు ఉన్నా కూడా లేకున్నా కూడా మీకు ఎప్పుడు ఆపద వచ్చిన నేనున్నానంటూ మీకు సేవలు చేస్తూ మీ అన్న రాజు ఠాగూర్ ఎప్పుడు మీకు తోడుగా ఉంటాడని మీకు సేవకుడిగా సేవ చేస్తాడని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠా గూర్ తెలిపారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గత పాలనలో ఒక్క పంటకే నీళ్లు రావడం ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కృషితో రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందుతుండటంతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామనితెలిపారు. సాగునీటిసదుపాయాలు మెరుగుపడడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిందని, రైతుల జీవనప్రమాణాలుమెరుగయ్యాయని పేర్కొంటూ, ఇందుకు కారణమైన ఎమ్మెల్యే కి రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ను తదితరులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ట్రినిటీ డిగ్రీ,పీజీ కాలేజీలో విజయవంతంగా**

# ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహణ




**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెదపల్లి లోని ట్రినిటీ డిగ్రీ,పీజీ కాలేజీలో ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో క్వెస్ కార్ప్,భారత్ బయోటెక్,ఆదర్శ ఆటోమోటివ్,ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్,ఐ ప్రాసెస్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 80 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు పొందడం విశేషం. ఈ సందర్భంగా ట్రినిటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ ట్రినిటీ సంస్థల్లో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించడం మా బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందే విధంగా వారిని నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ట్రినిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. నీతా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఎం.రాంచందర్ ,అధ్యాపక బృందం,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా రవాణాలో కొత్త అధ్యాయం

**గొట్టిపర్తికి చేరిన ఆర్టీసీ బస్సు**



**వాస్తవం : తుంగతుర్తి**

సూర్యాపేట డిపోకు చెందిన టీఎస్ఆర్టీసీ బస్సు సోమవారం ఉదయం 8:30 గంటలకు గొట్టిపర్తి గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు ఈ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ కొత్త బస్సు సౌకర్యంతో విద్యార్థులు, ఉద్యోగులు మరియు సామాన్య ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగి,రాకపోకలు మరింత సులభతరంఅయ్యాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థల సేకరణపై నాయకులు దృష్టి సారించారు. స్థల దాత గుమ్మడవెల్లి సోమన్న పాలకేంద్రం సమీపంలో కేటాయించిన స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పరిశీలించారు. మహిళా సాధికారతకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఉపసర్పంచ్ అన్నెబోయిన శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమన్న, చందా వెంకన్న, వార్డు సభ్యులు కోతి ఉమా యాకయ్య, యువజన నాయకులు కొండ సాయి, మాదగాని రాజు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# 100 ఎడ్లబండ్లలో వైకుంఠపురానికి తరలిన భక్తులు



వాస్తవం : అందోల్

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ నియోజకవర్గం లోని చౌటుకూరు మండల పరిధి లోని ఆయా గ్రామాల ప్రజలు 100 ఎడ్లబండ్లలో సంగారెడ్డి ప్రాంతంలో ఉన్న వైకుంఠాపురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి తరలి వెళ్లారు. ముందుగా మండల పరిధిలో చౌటుకూరు నుండి మొదలైన ఎడ్ల బండ్లు మండల పరిధిలోని సరాపల్లి ,కోర్పోల్, సుల్తాన్పూర్ ,శివంపేట్, గ్రామాల నుండి ఎడ్ల బండ్లు భారీ ఎత్తున జై శ్రీమన్నారాయణ అని నినాదాలు చేసుకుంటూ తరలి వెళ్లారు.మంగళవారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలని ఉద్దేశంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు దారి పొడవునా భక్తులు ఎడ్ల బండ్లనును అనుసరించి నడవడం తో దారి పొడవునా భక్తుల కోలాహలం కనిపించి జై శ్రీమన్నారాయణ నినాదాలు మారుమ్రోగాయి.


# చైనా దారం..బతుకుల అభద్రం

మాయదారి చైనా మాంజా

మనుషుల్ని మింగేస్తుంది బాబోయ్

పరాయి దేశం మాంజతో ప్రాణాలకు చేటు





వాస్తవం : మందమర్రి : (మోకనపల్లి బద్రి)

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ, మున్సిపాలిటీలో సంక్రాంతి పండుగ సంబరాలు రంగ -రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఎటు చూసినా..నీలి ఆకాశమంతా.. రంగు,రంగుల పతంగులతో ఇంద్రధనస్సు వెళ్ళు విరిసినట్టు తారాసపడుతోంది.పిల్లలు,పెద్దలు,స్త్రీలు సంక్రాంతి పండుగను సంబరంగా నిర్వహించుకోవాలనుకుంటున్న తరుణంలో..రాష్ట్రమంతా..ఈ పతంగిని ఎగరేసే ,పరాయి దేశ మాంజాలతో మరణ మృదంగం మోగించే సూచన కనబడుతుంది.పండుగ సంబరం మరణానికి దారి తీస్తుందా..అంటూ.. పతంగుల ఆటగాళ్లు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలో పతంగుల దుకాణాలు చాలానే వెలిశాయి కానీ దుకాణదారులు వాడుతున్న మాంజాలు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారు, వాటి ద్వారా మనుషులకు ఏమైనా ప్రమాదం సంభవిస్తుందా..మాంజాలు ఎలాంటి దారాలతో తయారుచేస్తున్నారు. ఒకవేళ ప్రాణాంతకమైన పరాయి దేశ మాంజాలను అమ్మినట్లయితే ..ఆ పతంగుల దుకాణదారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకో కోవాలని, పోలీసు వారిని కోరడమైనది .పతంగులు అమ్మే వారికి పోలీసుల పర్మిషన్ తప్పనిసరి చేయాలని, పోలీసుల పర్మిషన్ లేకుండా పతంగుల దుకాణాలు నిర్వహించకూడదని, పట్టణ మేధావులు ,విద్యావేత్తలు ,పండుగ అనుభూతిపరులు అభిప్రాయపడుతున్నారు.

# ఏఎన్ఎం,ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

అర్హతకు మించి వైద్యంతోనే

నా భర్త తీవ్ర అనారోగ్యం పాలయ్యారు

నీలారపు రజిత



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

అర్హతకు మించి వైద్యం చేసి,నా భర్త తీవ్ర అనారోగ్యానికి గురయ్యేలా చేసిన ఏఎన్ఎం ఆర్ఎంపీ లపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో నీలారపు రజిత వినతి పత్రం అందజేశారు.బాధితురాలు నీలారపు రజిత తెలిపిన వివరాల ప్రకారం..పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లిలో హోంగార్డుగా పనిచేస్తున్న నీలారపు సతీష్,రజిత దంపతులు నివసిస్తున్నారు.ఈ క్రమంలో డిసెంబర్ 7న నీలారపు సతీష్ ఇంట్లో విద్యుత్ షాక్ రావడం తో ఆర్ఎంపి వైద్యుడిని చికిత్స కోసం పిలిచాం.దింతో ఆర్ఎంపి వైద్యుడు సతీష్ తన భార్య ఏఎన్ఎం శిరీషతో కలిసి నీలారపు సతీష్ ఇంటికి చేరుకొని ఏఎన్ఎం శిరీష ఇంజక్షన్ ఇచ్చారని తెలిపారు. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే నా భర్త అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా హుటాహుటిన ఆర్ఎంపి వైద్యుడు తమకు కరీంనగర్లో ప్రైవేటు ఆసుపత్రి ఉందని తెలుపుతూ అక్కడికి తరలించారు. అక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో ఉంచి మూడు రోజులు పరీక్షలు చేసి రూ. 1.40వేలు బిల్లు కట్టించుకొని ఇంటికి పంపించారు. కానీ ఆసుపత్రి నుంచి బయటికి వచ్చే క్రమంలో పక్షవాత ధోరణితో చెయ్యి కాలు పనిచేయకుండా వచ్చాడని సతీష్ భార్య రజిత తెలిపింది. తన భర్త పరిస్థితిని చూసిన నీలారపు రజిత గ్రామస్తులతో కలిసి ఆర్ఎంపి వైద్యుడు సతీష్ నిలదీయగా..తిరిగి తన పైనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి బెదిరింపులకు గురి చేశాడని వాపోయింది.తన భర్త కు ఇంజక్షన్ వేసి తన అనారోగ్య పరిస్థితికి కారణమైన ఏఎన్ఎం శిరీష,ఆర్ఎంపి వైద్యుడు సతీష్ పై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యశాఖ అధికారికి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశానని,వారి పై తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు.

### పంచాయతీ అధికారిని కలిసిన

## నూతన సర్పంచ్ రేండ్ల శారద



వాస్తవం : రామగిరి

సోమవారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన కల్వచర్ల నూతన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి.నూతనంగా ఎన్నికైన కల్వచర్ల గ్రామ సర్పంచ్ కు జిల్లా పంచాయతీ అధికారి అభినందనలు తెలిపారు.అనంతరం కల్వచర్ల గ్రామంలోని పలు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు,దానికి పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి సానుకూలంగా స్పందించారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే కిషోర్



వాస్తవం : తిరుమలగిరి

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ తిరుమలగిరి మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.కేతర్మే తండా బి ఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లకావత్ వెంకన్న, గుండెపురి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సైదులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బి ఆర్ ఎస్ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.

### నిధులు మంజూరు చేయించిన

### ఐటి మంత్రికి చిన్న ఓదాల ప్రజలు పాలాభిషేకం



వాస్తవం : మంథని

మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి నిధులు మంజూరు.చిన్న ఓదాల బస్టాండ్ నుండి మానేరు వరకు రోడ్డు నిర్మాణం కొరకు కోటి రూపాయల నిధులు మంజూరి చేయించిన ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ సర్పంచ్,పాలక వర్గం,ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం చిన్న ఓదాల గ్రామంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య తో పాటుగా గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీల వార్డుల ఏర్పాటు ఏకపక్షం

శాస్త్రీయ పద్ధతిలో విభజన చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



మున్సిపాలిటీల వార్డుల ఏర్పాటు ఏకపక్షం శాస్త్రీయ పద్ధతిలో విభజన చెయ్యాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ వార్డుల విభజన ఏర్పాటు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల ఓటర్ లిస్టు సుమారు 15 వేల సభ్యులను గజ్వేల్ పట్టణ ప్రజలతో కలిపి 48064 సభ్యుల ఓటర్ లిస్టుతో చేసిన వార్డుల పునర్విభజన ఏర్పాటు ఏకపక్షంగా ఉందని అన్నారు.ఈ వార్డుల పునర్విభజనను సమీక్ష చేసి పరిపాలనకు, ప్రజలకు సౌకర్యంగా అనుకూలంగా శాస్త్రీయ పద్ధతిలో వార్డుల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు.గజ్వేల్ పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ వార్డుల లోకి నివాసం కోసం మారిన ప్రజల వార్డుల లోకి ఓటర్ లిస్టు మారాలని ఎన్నోసార్లు సవరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఇప్పటి వరకు వారి పేరు ఓటర్ లిస్టులో మారడం లేదని అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల నివాసం ఆధారంగా వార్డుల విభజనలో వారి పేర్లు నమోదు కాలేదని వీటిపై వెంటనే సమీక్ష సర్వే చేయడం ద్వార ప్రజాభిప్రాయం నకు అనుకూలముగా వార్డ్ ల పునర్విభజన చేయాలని కోరినారు.

పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు

# జిల్లాలో ఎరువుల కొరత లేదు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్

గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా..ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందని సూచించారు.కనీస సదుపాయాలు కల్పించాలని,జిల్లాలో యాసంగి సాగు కోసం మొత్తం 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటి దాకా 10 వేల 99 1 మెట్రిక్ టన్నులు వచ్చిందని వెల్లడించారు. మిగతా ఎరువులు తెప్పిస్తున్నామని పేర్కొన్నారు.ప్రైవేట్ డీలర్లు 223, పీసీసీఎస్ షాపులు 54, డీసీఎంఎస్ 16, ఏఆర్ఎస్ కే 13 ఎరువుల షాపులు ఉన్నాయని వెల్లడించారు. అన్ని షాప్ లలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి విక్రయాలు మొదలు పెట్టాలని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# గజ్వేల్ ఎమ్మెల్యేగా కెసిఆర్ ఉండడం ఇక్కడి ప్రజల దురదృష్టకరం



గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ

వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరం,సమస్యలను గాలికి వదిలి ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులు, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో చర్చించాల్సిన కేసీఆర్ అవేమి పట్టించుకోకుండా హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్లిపోవడం సిగ్గుచేటని నిలదీశారు. కేవలం ప్రభుత్వ సదుపాయాలు, ప్రజల సొమ్మును ఎంజాయ్ చేస్తున్న ఆయన ఒక్క నిమిషం కూడా ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి నిధులు సాధించాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ వారిని అరిగోస పెడుతున్నట్లు చెప్పారు. పేద ప్రజల లక్షల కోట్లు దండుకున్న కేసీఆర్ కుటుంబం ఇప్పటికే విచ్ఛిన్నం కాగా, పేదల ఉసురు ఊరికే పోదని ఎద్దేవా చేశారు. ముంపు బాధితులకు అరచేతిలో వైకుంఠం చూపిన కేసీఆర్,హరీష్ రావు,అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డిలకు వారి ఉసురు తప్పకుండా తగులు తుందని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రి హోదాలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ గజ్వేల్ నియోజక వర్గానికి నయా పైసా సాధించకపోవడం ప్రజలు చేసుకున్న పాపమని, దమ్ముంటే ఇక్కడి బిఆర్ఎస్ నేతలు ఫాంహౌజు వెళ్లి కేసీఆర్ ను నిలదీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,నేతలు సమీర్,ఉడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, జహంగీర్, భాస్కర్ అరుణ్ పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ డాక్టర్ చికిత్స వల్ల వ్యక్తి మృతి

వాస్తవం : తంగళ్లపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.అనారోగ్యంతో స్థానిక ఆర్ఎంపీ వద్దకు వెళ్లిన మహమ్మద్ హమీద్ అనే వ్యక్తి,ఇంజక్షన్ తీసుకున్న కొద్దిసేపటికే మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...మహమ్మద్ హమీద్ ఛాతీలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం ఓ ఆర్ఎంపీ వద్దకు వెళ్లారు. అక్కడ సదరు ఆర్.ఎం.పి డాక్టర్ హమీద్‌కు ఒక ఇంజక్షన్ ఇచ్చారు.అయితే ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే హమీద్ పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయాడని హమీద్ మృతికి ఆర్ఎంపీ నిర్లక్ష్యమే కారణమని బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు.డాక్టర్ ఇచ్చిన ఇంజక్షన్ వికటించడం వల్లే మా మనిషి చనిపోయాడు అంటూ వారు కన్నీరు మున్నీరవుతున్నారు. సరైన అవగాహన లేకుండా మందులు వాడటం వల్లే ఈ అనర్థం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు ఆర్ఎంపీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పలువురిని సత్కరించిన పంచాయతీ పాలకవర్గం



వాస్తవం : రుద్రంగి

నూతనంగా ఎన్నికైన రుద్రంగి గ్రామపంచాయతీ పాలకవర్గం, సర్పంచ్ బండి లక్ష్మీనారాయణ అధ్యక్షతన సోమవారం రోజున మర్యాదపూర్వకంగా రుద్రంగి తాసిల్దార్ పుష్పలత,ఎస్సై బి శ్రీనివాస్, అలాగే నూతనంగా ఎన్నికైన రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎలిగేటి సూర్యకిరణ్ కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ఎర్రం గంగ నరసయ్య,తరె లింగం,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,శంకర్,వార్డు సభ్యులు పలురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జి.ఎంకు సన్మానం



వాస్తవం : రామగిరి

సోమవారం ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 140/2018 రామగుండం ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ కు ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రెటరీ ఆన్ తోటి నాగేశ్వరరావు,లైసెన్ ఆఫీసర్ గడిపల్లి మహేష్, కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్,ఎస్సీ సీనియర్ నాయకుడు కనుకుంట్ల బానేష్,ఎన్ ఎన్ పిసి జమేదార్ మనీష్,విక్టర్,సెంట్రల్ కమిటీ మొగిలి,పాక రవి,బ్రాంచ్ కార్యదర్శి,ప్యా గ శైలేజ,బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగపండ్ల సుమన్,బీసీ నాయకుడు ఏ పి ఏ ఏ ఎల్ పి ఫిట్ కార్యదర్శి ఎం శంకర్ దయాల్ శర్మ,ఎస్సీ సభ్యులు నక్క రాజేష్ పాల్గొన్నారు.

# మందమర్రి మహిళలకు సింగరేణి వరాల జల్లు

సింగరేణిలో స్త్రీలకు శిక్షణ
కుటుంబాలకు రక్షణ,కుటుంబ పోషణలో సగభాగమైన
సింగరేణి ఏరియా మహిళలు

వాస్తవం : మందమర్రి





మంచిర్యాల జిల్లామందమర్రి లోని సింగరేణి ప్రాంగణ మైన (సి ఈ ర్ )క్లబ్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యం లో.. పట్టణ మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్స్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్ర మానికి ముఖ్య అతిధి గా ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ , మందమర్రి సేవా అధ్యక్షురాలు, పాల్గొని తమ సందేశం ఇచ్చి నూతన కోర్సులను, ప్రారంభించి, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. 202324, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు మందమర్రిలోని సి ఈ ర్ క్లబ్బు లో మధ్యాహ్నం 3.00 గంటలకు 607 మంది టైల రింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ డి సి ఏ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ.. శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సిం గరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుం టుందని,ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనం గా చేపడుతుందని అన్నారు. మహిళలు, యువతులు, యువకులు ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వ యం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మా ర్గదర్శకంగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీ.జీ.ఎం పర్సనల్ మందమర్రి సిహె చ్.అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సింగరేణి సేవాసమితి కోఆర్డినేటర్ నెల్సన్, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ చికిత్స వల్ల వ్యక్తి మృతి

వాస్తవం : తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో వి షాదం చోటు చేసుకుంది.అనారో గ్యంతో స్థానిక ఆర్ఎంపీ వద్దకు వెళ్లి న మహమ్మద్ హమీద్ అనే వ్యక్తి, ఇంజక్షన్ తీసుకున్న కొద్దిసేపటికే మృతి చెం దడం స్థానికంగా కలక లం రేపింది.కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం...మహమ్మద్ హమీద్ ఛాతీలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం ఓ ఆర్ఎంపీ వద్దకు వెళ్లారు. అక్కడ సదరు ఆర్.ఎం.పి డాక్టర్ హమీ ద్ కు ఒక ఇంజక్షన్ ఇచ్చారు.అయితే ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే హమీద్ పరిస్థితి విష మించి ప్రాణాలు కో ల్పోయాడని హమీద్ మృతికి ఆర్ఎంపీ నిర్లక్ష్యమే కారణ మని బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపి స్తున్నా రు.డాక్టర్ ఇచ్చిన ఇంజక్షన్ విక టించడం వల్లే మా మనిషి చనిపో యాడు అంటూ వారు కన్నీరుమున్నీ రవుతున్నారు.సరైన అవగాహన లే కుండా మందులు వాడటం వల్లే ఈ అనర్థం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు ఆర్ఎంపీపై కఠిన చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసు న్నారు.

# అసెంబ్లీ నేపథ్యంలో ముందస్తు అరెస్టులు

వాస్తవం : జైపూర్




మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని మాజీ సర్పం చ్‌లను సోమవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు.చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ సర్పంచ్లను అరెస్ట్ చేయడంపై మాజీ సర్పంచులు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెం డేళ్ల నుండి రావలసిన బిల్లు బకాయిలను వెంటనే చెల్లిం చాలని వారు డిమాండ్ చేశారు. బిల్లులు రాక మాజీ సర్పంచులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా వారికి రావాల్సిన బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అభినందనలు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించా రు.కోచ్ సంపత్ గౌడ్, అసిస్టెంట్ కోచ్ జగన్ మోహన్ జిల్లా యువజన అధికారి రాందాస్ ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గ రిమ అగ్రవాల్ అభినందించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన 49 వ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రా ష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన వివిధ జిల్లాల నుండి ఎస్ఏటీజీ రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ నుంచి ఐదుగురు పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసినందుకు విద్యార్థులను

తుంగతుర్తిలో రోడ్డు పనుల జాప్యంపై

# అన్నెపర్తి జ్ఞానసుందర్ నిరసన



వాస్తవం : తుంగతుర్తి

మండల కేంద్రంలో కోర్టు నుంచి గాంధీ విగ్రహం వ రకు నిలిచిపోయిన రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకుడు, బా ర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ ఆ ధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు.ప్రొద్దుపై ఎ గురుతున్న దుమ్ము వల్ల స్థానికులు ఆరోగ్య సమస్యల తో ఇబ్బందులు పడుతున్నారు. అసంపూర్తి పనుల వల్ల ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతు న్నారు.అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వీడి పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరిం చాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు కటకం సూరయ్య,షేక్ జాన్ సార్,జ లేంధర్,కొండ రాజు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణికు అధికారులు గైర్హాజర్



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల ప్రజలు ప్రతి సో మవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ ఎండిము జీబ్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావా ణి కార్యక్రమానికి ఆ నాలుగు శాఖల అధికారులు మాత్రమే హాజరు కావడం కనిపిస్తోంది.మిగతా శాఖల అధికారులు హాజరుకాకపోయినా వారిపై ఉన్నతాధి కారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు తరచూ నిర్లక్ష్యం వహిస్తున్నారని వినికిడి. ఇప్పటికైనా ప్రజావాణికి అధికారులందరూ హాజరై ప్రజల సమస్య లను సకాలంలో పరిష్కరించాలని స్థానికులు కోరుతు న్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో రాణి,ఎంపీఓ వెంకట నరసయ్య, ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్,ఉపాధి హా మీ ప్రోగ్రాం అధికారి పద్మ, ఆరోగ్యశాఖ ఏఎన్ఎం పాల్గొన్నారు.

అండర్ 14 బాలికలఖో ఖో టీంలో

# పెద్దలింగాపూర్ విద్యార్థి ఎంపిక

వాస్తవం : ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలం పెద్దాలింగా పూర్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కొ మ్ముల గౌతమి నవంబర్ 11 వ తేదీన ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో జగిత్యాల జిల్లా కథలాపూర్ జరిగిన అండర్ 14 ఖో ఖో పోటీలో ప్రతిభ కనబరిచినరాణిం చడంతో రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో ఖో పోటీలకు ఏంపికయందని హర్షం.వ్యక్తం చేశారు ఈ విద్యారి అ త్యుత్తమ శిక్షణ ఇచ్చి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యా యుడు సంద్రకారి రాజును పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బోయ తిరిపతిప్రత్యేక అభినందనలు తెలిపారు రాష్ట్ర స్థాయి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రాజుకి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

# ప్రతి రైతుకు సరిపడా యూరియా పంపిణీకి పటిష్ట చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావుభూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి10 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ అమలు**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్,యూరియా పంపిణీ పై ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ  కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్‌లో యూరియా సరఫరాలో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ  రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్‌కు ఎటువంటి యూరియా కొరత లేదని,జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందించిన వెంటనే స్టాకు పంపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో,ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు. యాప్ వినియోగం లేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించి భూ విస్తీర్ణం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని,వ్యవసాయ విస్తరణ అధికారులు,సంబంధిత సిబ్బందిని సెల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని,ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. భారీ సబ్సిడీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే యూరియా రైతులకు మాత్రమే చేరాలని,ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని,అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ,సకాలంలో యూరియా పంపిణీ 70 లక్షల మంది రైతుల సంబంధించిన సున్నితమైన అంశమని,దీనిని జిల్లా కలెక్టర్ లు రెగ్యులర్‌గా మానిటర్ చేయాలని సి.ఎస్ సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్,డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఎక్కడ ఉన్నాయి,ప్రతిరోజు ఎంత యూరియా పంపిణీ జరుగుతుంది. వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు మీడియా కు అందిస్తూ సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం కంటే 87 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,ఎక్కడ ఎటువంటి కొరత లేదని,మొత్తం 11 వేల 912 సెల్ పాయింట్ల





ద్వారా యూరియా రైతులకు విక్రయిస్తున్నామని అన్నారు. మహబూబ్ నగర్,జనగాం,నల్గొండ, పెద్దపల్లి,ఆదిలాబాద్ జిల్లాలో డిసెంబర్ 20 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా డిఫరెన్స్ జరుగుతుందని, 82 వేల 59 మంది రైతులు 2 లక్షల 1 వేల 789 బ్యాగుల యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,యూరియా బుకింగ్ యాప్ ద్వారా పెద్దపెల్లి జిల్లాలో 22 వేల మంది రైతులు దాదాపు 60 వేల యూరియా బ్యాగులను బుక్ చేశారని తెలిపారు. రైతులు ఎకరానికి కేటాయించే యూరియా బస్తాల సంఖ్య పెంచాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. యాప్ వినియోగం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, యూరియా బుకింగ్ లో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి  శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# 8 పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు ప్రదానం



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిది**

సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లాస్థాయి అవార్డులను, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద 6 ముఖే అంశాలలో స్వీయ మదింపు (సెల్ఫ్ రేటింగ్ ) నిర్వహించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలలను బయటి వారి నుంచి తనిఖీ చేయించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీటి వసతి,మరుగుదొడ్లు మూత్రశాలల నిర్వహణ,విద్యార్థులకు చేతులు పడుకోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన,మిషన్ లైఫ్ కార్యక్రమాలు ( ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన) ఇటువంటి అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేసామని అన్నారు. స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలలో హైజిన్ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో శారద,ఎఎంఓ డా.పి.యం. షేక్,సీఎంఓ కవిత,సంబంధిత ప్రధానోపాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్

# పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షునిగా సట్టు కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి.సమీఉల్లాకన్**





**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కమిటీ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా రెండవసారి సట్టు కనకయ్య,ప్రధాన కార్యదర్శిగా ఎండి.షమీఉల్లాకన్, ఉపాధ్యక్షులుగా అనాసి.జ్యోతి, ఆర్థిక కార్యదర్శి రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల శంకరయ్య, గౌరవ సలహాదారు కే.సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధిగా జి.రవి,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.  ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ టెట్ పండితులకు వారి భాషలలోనే నిర్వహించాలి,పెన్షనర్స్ కు బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండిత్ పోస్టులను మంజూరు చేయాలని,తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎన్.బిక్షపతి,రాష్ట్ర ప్రతినిధి జహంగీర్,పలు భాష పండితులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# పిహెచ్‌డి పట్టభద్రుడుకి అభినందనలు

వాస్తవం : సిరిసిల్ల

పి హెచ్ డి పట్టా పూర్తి చేసుకొని వేములవాడ శ్రీ రాజన్నను దర్శించుకున్న పెండ్యాల విక్రమార్క ని అడ్వకేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులునర్మేట రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు .భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు,అపద్బంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కనపల్లి భాస్కర్ విక్రమార్కని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అపద్బంధన జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ... పెండ్యాల విర్కమార్కఎన్నొ అటు పోట్లు ఎదుర్కొని ఇంతటి స్థాయికి ఎదిగి పి హెచ్ డి సాధించి కాం



గ్రెస్ రాష్ట్ర నాయకులుగా ఎదిగిన విక్రమార్కకి శుభాకంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అక్కనపల్లి భాస్కర్,నర్మేట రమేష్,అడ్వకేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్,గంగాధర్, అఖిల్,జహీర్,సుకుమార్.నవీన్,నరేష్,పాల్గొన్నారు.

# రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

వాస్తవం : కోదాడ

మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, సోమవారం నాడు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి అన్నారు. కర్ల రాజేష్ ను చట్ట విరుద్ధంగా కస్టడీలోకి తీసుకుకొని చిత్రహింసలు పెట్టింది అతనికి చనిపోయే పరిస్థితి తీసుకొచ్చింది చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డినే అన్నారు. ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారిని సస్పెండ్ చేయకపోవడం దారుణమైన చర్యను అన్నారు. కుల వివక్షతను పోలీసు ఉన్నతాధికారులు పాటిస్తున్నారని అన్నారు. చిలుకూరు ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అని అన్నారు. తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని అలాగే కర్ల రాజేష్ ఉంటది అని పనులైన నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్లచేత పోస్టుమార్టం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను నెరవేరేంతవరకు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృ




తం చేస్తామని నిరాహార దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలోబచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బొడ సునీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు ఎమ్మెస్ పి రాష్ట్రనాయకులు ఎర్ర వీరస్వామిమాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,ఎంఎస్పి రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ,ఎం.ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మునగాల మండలం అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, భారాఖతు గూడెం గూడెం గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, ఆకుపాముల గ్రామశాఖఅధ్యక్షులు తాళ్లపాక వీరబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ములుగురు వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్త్యాల గ్రామ నూతన పాలక వర్గానికి ఘన సన్మానం

**నేటి యువతకు ఆదర్శంగా**

**నూతన పాలక వర్గం : ఆర్జీవన్ జి. ఎం లలిత్ కుమార్**

**గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధానలక్ష్యం**

**ముస్త్యాల గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్**

వాస్తవం : గోదావరిఖని

.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకర మహేష్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణను ఆర్జీవన్ జి. ఎం లలిత్ కుమార్ శాలువాతో నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిఎం వినతి పత్రం అందజేశారు.ముస్త్యాల గ్రామంలో పలు సమస్యల గురించి ఆర్



.జి. 1జీఎం.తో గ్రామ అభివృద్ధి కొరకు ముత్యాల గోదారి ఒడ్డున పుష్కర ఘాటు నిర్మించాలని, గ్రామపంచాయతీ నుండి స్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామపంచాయతీ నుండి మంథని మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు, ముస్త్యాల గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

ఎస్ఐ డి పృథ్వీధర్ గౌడ్

వాస్తవం : చిగురుమామిడి: చిగురుమామిడి మండల నూతన ఎస్ఐగా దూలం పృథ్వీధర్ గౌడ్ సోమవారం విధులను చేపట్టారు.కరీంనగర్ సీపీఆర్పిలో విధులు నిర్వహించిన పృథ్వీధర్ గౌడ్ బదిలీపై చిగురుమామిడికి వచ్చారు.ఇక్కడ పని చేసిన ఎస్ఐ ఆర్ సాయి కృష్ణ మానకొండూర్ కు బదిలీపై వెళ్ళారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని,శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి ఉంచుతామన్నారు.మండల ప్రజలు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు.



# బిజెపిలో చేరికలు



వాస్తవం : వేములవాడ

వేములవాడ నియోజకవర్గ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మచ్చ శేఖర్, ఆరేపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ముజేడి రాంబాబు మండలాధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ చేరారు తదనంతరం బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని మర్యాద పూర్వకంగా కలిశారు తదనంతరం చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్ ,ఆరేపల్లి గ్రామ ఉపసర్పంచ్ సిలువేని ప్రశాంత్ మండల ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వార్డు సభ్యులు సోల్ల దేవేందర్ నాయకులు కట్ట శ్రీకాంత్ బాలకృష్ణ కంసాని రాము గాండ్ల తిరుపతి పోచంపల్లి భాను సంజీవరెడ్డి దామోదర్ రెడ్డి పేరంగాని మల్లేశం,అల్లుగొండ సందీప్, ఏడపెల్లి కళ్యాణ్, జోగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

**ప్రాథమిక పాఠశాలను**

## సందర్శించిన సర్పంచ్ సోమన్న



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం, గుండెపురి గ్రామ సర్పంచ్ కొమ్ము సోమన్న గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది.విద్యార్థుల యొక్క విద్య ప్రమాణాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఒక పిరియడ్ సమయం కేటాయించి స్వయంగా నాలుగు,ఐదవ తరగతి విద్యార్థులకు గణితం,డిక్టేషన్ చెప్పడం జరిగింది.విద్యార్థులకు విద్య ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత లుపెంచమని ఉపాధ్యాయులను కోరడం జరిగింది. పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు వారికి కొంత సమయం కేటాయించి ఉదయం సాయంత్రం చదువుపై శ్రద్ధ చూపే విధంగా చూడాలని సూచించారు.

**పలు సూచనలు చేసిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి**



వాస్తవం : జూబ్లీహిల్స్

జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు.ఈసమావేశంలో నగరంలోని కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పాల్గొని బడ్జెట్ కేటాయింపులు,అభివృద్ధి పనుల ప్రాధాన్యతలపై చర్చించిపలు సూచనలు చేశారు. స్టాండింగ్ కమిటీ ఆమోదం పొందిన ఈ ప్రతిపాదనలను తదుపరి జరిగే జనరల్ బాడీ సమావేశంలో ప్రవేశపెట్టి తుది ఆమోదం తెలపనున్నారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

వాస్తవం : మనోహరాబాద్

కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెట్ల గౌరారం గ్రామ శివారులో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం మండలంలోని రంగాయపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన శ్రీనివాస్ 45" సం"వ్యవసాయ పనితోపాటు తాపీ మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు.శ్రీనివాస్ కు భార్య ఇద్దరు పిల్లలు కలరు.గత 6 నెలల క్రితం చిన్న కుమారుడు రమేష్ ప్రేమ వ్యవహారంలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగాయి. అప్పటినుంచి మనస్థాపానికి గురై శ్రీనివాస్ బాధపడుతూ ఉండేవాడు.28/12/2025 ఆదివారం రోజు రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు.సోమవారం ఉదయం లేచి చూసేసరికి శ్రీనివాస్ ఇంట్లో కనబడలేదు,కుటుంబ సభ్యులు చుట్టుపక్కల



ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు.వెతికె క్రమంలో గ్రామ శివారులోకి వచ్చేసరికి అడవి ప్రాంతంలో టేకు చెట్టుకి శ్రీనివాస్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రూప్ 2 విజేతకు సన్మానం

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలో ప్రముఖ పత్తి వ్యాపారి బుక్క లక్ష్మణ్ కుమార్తె బుక్క సారిక గ్రూప్ 2 లో మాత శిశు సంక్షేమ శాఖ లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం పొంది కొడకండ్ల మండలంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తల్లిదండ్రులను, బుక్క సారిక ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ చదువును ఇష్టంగా కష్టపడి చదివితే గొప్ప గొప్ప విజయాలతో పాటు, ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవొచ్చని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కష్టపడి చదివిస్తే, పిల్లలు వారి యొక్క కష్టాన్ని అర్థం చేసుకొని తల్లిదండ్రుల కలలను నిజం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. తల్లిదండ్రులకు,గురువులకు, బంధువులకు, తిరుమలగిరి పట్టణానికి మంచి పేరు తెచ్చిన సారికను అభినందించారు. తెలివితేటలను, జ్ఞానాన్ని



ఉపయోగించి ఇంకా ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోని సమాజానికి సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగట్టు మల్లయ్య, డాక్టర్ రామచంద్రన్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, కందుకూరి ప్రవీణ్, ముద్దంగుల యాదగిరి, పోరెల్ల లక్ష్మయ్య, పులిమామిడి సోమయ్య, తుమ్మ చంద్రమౌళి, సుంకర కిరణ్, కాసిం, విజయ్ కుమార్, ఉదయ్, దేవులపల్లి గణేష్, గూడూరు వెంకన్న, శీలం ఉపేందర్ గౌడ్, వంగరి సోమకృష్ణ, లక్ష్మణ్, శ్రీధర్, పొదిల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణకు కలరీపట్టు ఎంతో దోహదం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

స్వీయ రక్షణకు కలరీపట్టు ఎంతో దోహదం చేస్తుందని శివలింగు శ్రావణి ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రావణి ఆంజనేయులు మాట్లాడుతూ... భారతదేశంలో ఆత్మరక్షణ చేసుకోవడంలో నైపుణ్యం గల కళలలో ఒకటిగా ఉన్న కలరిపట్టు నైపుణ్య తరగతులను వరల్డ్ కలరీపట్టు ఫెడరేషన్ సహకారంతో కేరళకు చెందిన సీవీవీ కలరీ సంఘం ఫౌండర్ డాక్టర్ కృష్ణా ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం లోని ఓ గార్డెన్ లో కలరిపట్టు పై రెండు రోజులు సుమారు 20 మందికి శిక్షణనిచ్చారు.కలరీపట్టు నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణ పొంద



డానికి కావలసిన సామర్థ్యాన్ని అందిస్తాయని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అఫీషియల్ ట్రైనర్ ఉమేశ్ గురుకుల్, ఎగ్జామినర్ సబితా గురుకుల్ శిక్షకులు పాల్గొన్నారు.

# ప్రొటెస్టెంట్ క్రైస్తవుల్లకు అధిక ప్రాధాన్యత అవసరం

వాస్తవం : కోదాడ

రాష్ట్రంలో ప్రొటెస్టెంట్ క్రైస్తవుల సమస్యలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యేసయ్య సోమవారం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి మాటల ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర పాస్టర్స్ అండ్ క్రైస్తవుల అసోసియేషన్ నేతలతో చర్చలు జరిపి, గోనే సాల్మన్ రాజును చైర్మన్‌గా, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అసోసియేషన్ నాయకులు ప్రొటెస్టెంట్ క్రైస్తవులకు నామినేటెడ్ పదవుల



కేటాయింపులో అధిక ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటా మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వంటపాక జానకి, సుందర్ రావు,రాజేష్,ప్రభుదాస్ నడిగూడెం,ఏసురత్నం ఇతర నేత లు పాల్గొన్నారు.

## సర్కిల్ కార్యాలయాన్ని తరలించొద్దు

## పోయిల జీవన్ దాస్



వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్, జోనల్ కార్యాలయాలను వేరే ప్రాంతానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించవద్దనిరాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు, మహనీయుల జయంతుల వ్యవస్థాపక అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డి సి సురేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సర్కిల్, జోనల్ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ల కాడి సూర్యం, గోల్కొండ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత మెగా వైద్య శిబిరాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

వాస్తవం : మాడుగులపల్లి

కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థంగా మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం మాడుగుల పల్లి మండలం ధర్మపురం గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,జిల్లా ఐపీఎస్ శరత్ చంద్ర పవర్ పాల్గొంటున్నట్లు క్యాంపు నిర్వహకులు టిపిసిసి ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ఈ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు,కండ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని మండల పరిసర ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తాగునీటికి కటకట



వాస్తవం : రాజేంద్రనగర్

మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడ పాత గ్రామంలోని దుర్గానగర్ కాలనీ వాసులు గత పది రోజులు తాగునీటి కటకటతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారామ్ ధూళిపాళ కాలనీ వాసులతో మాట్లాడారు. కాలనీవాసులకు సంఘీభావంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జలమండలి అధికారులను కలిసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు సాధ్యమైనంత త్వరలోనే నీటి సరఫరా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పద్మారావు,ఉపేందర్ నాథ్ రెడ్డి, రమేష్,గుట్టమీది నరేందర్,విటల్,మల్లేష్,సంతోష్, రాజ్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.